



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం

## తెలంగాణ



RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 11, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# కేంద్ర వివక్షతోనే ఆర్థిక సంక్షోభం

- కేటీఆర్ గురించి మాట్లాడడం వేస్ట్
- కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ
- హక్కుల కోసం పోరాడదాం అంటే..
- విపక్షాలు కుంటి సాకులతో దూరం : సీఎం రేవంత్ రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్:

కేసులకు భయపడే కేటీఆర్ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.. నేరాలు చేసే వాళ్లే కేసులకు భయపడతారని, తాను కాదని తెల్చి చెప్పారు.. రేవంత్ టీడీఆర్ స్కామ్ చేయనున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ స్పందిస్తూ, అసలు కేటీఆర్ గురించి మాట్లాడటం వేస్ట్ అని అన్నారు.

**కిషన్ రెడ్డి గారూ మీరు తెచ్చిన మెట్రో ఎక్కడ .**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి మెట్రో తానే తీసుకొచ్చానని చెప్పుకుంటున్నారని, ఆయన తెచ్చిన మెట్రో ఎక్కడుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులు తీసుకొస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తామని అన్నారు. ఎనిమిది మంది బిజెపి ఎంపిలున్నా రాష్ట్రానికి ఒక్క పైసా తీసుకురాలేదని రేవంత్ మండి



పడ్డారు.. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులున్నా ఎటువంటి ప్రయోజనం లేదన్నారు..

-మిగతా 2లో




## పొనకంటి వెంకన్న సుదర్శన,కలశ సహిత రాజగోపుర వైభవం

వివరాలు 4లో..

# ప్రణయ్ హంతకునికి ఉరిశిక్ష

- నల్లగొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు
- మరో ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా
- నల్లగొండ అదనపు జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు తుది తీర్పు
- కోర్టు వద్ద భారీ పోలీస్ బందోబస్తు
- ప్రతి ఆధారాన్నీ కోర్టుకు సమర్పించాం : పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నరసింహ





సుభాష్ శర్మ, ఉరిశిక్ష పడ్డ నిందితుడు

అక్షర విజేత, నల్లగొండ

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మిర్యాలగూడ పట్టణంలో జరిగిన పెరుమాళ్ల ప్రణయ్ కులదురహంకార హత్య కేసులో సోమవారం నల్లగొండ అదనపు జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు తుది తీర్పు ప్రకటించింది. ప్రణయ్ హత్య కేసులో మొత్తం ఎనిమిది మందిని నిందితులుగా గుర్తించగా.. ఏ1గా ఉన్న మారుతీరావు ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్నారు. ఏ2 సుభాష్ శర్మకు మరణ శిక్ష, మిగతా ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

-మిగతా 2లో

# గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

- కూతురు మరణిస్తే పోలీసుల అదుపులో తండ్రి
- ఇదేం న్యాయమన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అక్షర విజేత, ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం పట్ల మండిపడ్డారు. గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య చక్రం అనే మరో

-మిగతా 2లో



# దద్దరిల్లిన పార్లమెంట్

- లోక్‌సభలో ఎన్ఈపీ..రాజ్యసభలో డీలిమిటేషన్
- ఉభయ సభల్లో ప్రతిపక్షాల వాకౌట్
- బడ్జెట్ సమావేశాల రెండోదశ మొదటి రోజు సభాపర్వం

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

పార్లమెంటులో ఉభయసభలు దద్దరిల్లాయి. నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), త్రిభాషా విధానం, డీలిమిటేషన్ అంశాలపై పార్లమెంట్ ఉభయ సభలూ అట్టుడికాయి. లోక్‌సభలో ఎన్ఈపీ, త్రిభాషా విధానంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. రాజ్యసభలో డీలిమిటేషన్‌పై ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడులోని డీఎంకేపై విమర్శలు చేయడంతో ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. డీఎంకే, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నిరసనకు దిగడంతో 30 నిమిషాల పాటు సభ వాయిదా పడింది. పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకంపై అడిగిన ఒక ప్రశ్నకు.. తమిళనాడు ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహిస్తున్నదని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుపట్టారు.

-మిగతా 2లో

Sri Chaitanya
Educational Institutions

# దేశ వ్యాప్తంగా చైతన్య విద్యా సంస్థలపై ఐటి దాడులు

అక్షర విజేత, హైదరాబాద్:

దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై ఐటి సోదాలు చేపట్టారు.. తెలంగాణ , ఏపీ , ఢిల్లీ , ముంబై , బెంగుళూరు , చెన్నై లో ఏకకాలంలో ఐటి అధికారులు నేటి ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగినట్టు అధికారులు గుర్తించినట్టు సమాచారం. కాగా నీట్, జేఈఈ వంటి పరీక్షల కోసం ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో జాయిన్ చేస్తూ ఉంటారు. అయితే గత కొంతకాలంగా ఈ కళాశాలల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంతో

-మిగతా 2లో

# ముగిసిన నామినేషన్‌ల ప్రక్రియ

## నామినేషన్ లు దాఖలు చేసిన అయిదుగురు

వివరాలు 2లో..



# ప్రణయ్ హంతకునికి ఉరిశిక్ష



మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జనవరి 31న అమృత, ప్రణయ్ కులాంతర వివాహం చేసుకున్నారు. కూతురిపై అమితమైన ప్రేమ.. కులాంతర వివాహం ఇష్టంలేని అమృత తండ్రి మారుతీరావు ప్రణయ్ ను హత్య చేసేందుకు హంతకులకు సుపారీ ఇచ్చాడు. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూ డలోని ఓ ఆస్పత్రి వద్ద మాటు వేసిన నిందితులు ప్రణయ్ ను అతి కిరాతకంగా చంపారు. దీనిపై మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామి ఫిర్యాదు చేశారు. నిందితులు 8 మందిపై అండర్ సెక్షన ఎస్302 ఆర్ రెడ్ విత్ 34, 120(బి) రెడ్ విత్ 109 ఐపీసీ) (వి) ఆఫ్ ఎస్సీ ఎస్టీ /ఎస్టీ (పిఓఏ) యాక్టు 1989 , సెక్షన్ 25 (ఐఎన్ఏ) అండ్ 27 (3) ఆఫ్ అండ్ ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్ 1959 కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి కోర్టులో పోలీసులు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఐదేండ్ల పాటు కేసు వాదోపవాదాల అనంతరం నిందితుల్లో ఏ1 మారుతిరావు బెయిల్‌పై బయటకు వచ్చి 2020లో హైదరాబాద్‌లో సూసైడ్ చేసుకున్నారు. ఏ2 సుభాష్ శర్మకు ఉరి శిక్ష, ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరి శ్రవణ్, ఏ7 సముద్రాల శివ, ఏ8 ఎం.ఎ.నిజాంకు జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ 2వ అదనపు సెషన్స్ కోర్టు సోమవారం తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో చార్జిషీట్ సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ పి.శ్రీనివాస్ (ఎస్డిపిఓ మిర్యాల గూడ), సబ్ ఇన్‌స్పెక్టర్ బి.సుధీర్‌కుమార్, ఎమ్మెల్సీ పీఎస్, ప్రస్తుతం ఎస్‌డీపీఓ కె.రాజశేఖర రాజు, ఎస్‌డీపీఓ మిర్యాలగూడ పీఎన్‌డి ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మిర్యాలగూడ-1(టి) సైదిరెడ్డి, ఎస్ఐ సిడిఓ సిహెచ్, వీరస్వామి, ఏఎస్ఐ మధుసూధన్, లైజన్ అధికారులు, పినరేందర్, ఎన్.మల్లికార్జున్‌ను ఎస్పీ అభినందించారు.

**ప్రతి ఆధారాన్నీ కోర్టుకు సమర్పించాం : పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నరసింహ**

ప్రణయ్ హత్య కేసులో పోలీసులు సేకరించిన ప్రతి ఆధారాన్నీ కోర్టుకు సమర్పించడంలో కీలకంగా వ్యవహరించామని నల్లగొండ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నరసింహ చెప్పారు. తీర్పు అనంతరం కోర్టు ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ప్రణయ్ దురహంకార హత్య తీర్పు కూడా సంచలనంగా మిగిలిందన్నారు. 2019 నుంచి నేటి వరకు 102 మంది సాక్షులను సేకరించి, 82 మందిని విచారించి, 1600 పేజీల చార్జిషీటును సమర్పించినట్టు వివరించారు.



**భారీ పోలీస్ బందోబస్తు..**

ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు సందర్భంగా సోమవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో డీఎస్పీ శివరాంరెడ్డి సారథ్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. నిందితులు అస్గర్‌ను గుజరాత్ రాష్ట్రం సబర్మతి జైలు నుంచి, అబ్దుల్ బారి, సుభాష్ శర్మను నల్లగొండ కోర్టుకు తీసుకురావడంతో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఇతరులను ఎవరినీ కోర్టు ఆవరణలోకి అనుమతించలేదు.

**కనువిప్పు కలగాలి : ప్రణయ్ తండ్రి**

ఈ తీర్పుతోనైనా నేరస్తులకు కనువిప్పు కలగాలని ప్రణయ్ తండ్రి బాలస్వామి అన్నారు. ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు నేపథ్యంలో సోమవారం మిర్యాలగూడలోని ప్రణయ్ సమాధి వద్ద ఆయన తండ్రి బాలస్వామి, తల్లి ప్రేమలత పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బాలస్వామి మీడియాతో మాట్లాడారు. "ప్రణయ్ హత్యతో మేం చాలా కోల్పోయాం. ఇలాంటి హత్యలు జరగడం విచారకరం. ఈ తీర్పుతో కుల దురహంకార హత్యలు ఆగాలి" అని అన్నారు.



## కేంద్ర వివక్షతోనే ఆర్థిక సంక్షోభం

**అభివృద్ధి కోసం అఖిల పక్షం నిర్వహిస్తే ..**

రాష్ట్ర అభివృద్ధి కోసం అఖిలపక్ష భేటీ నిర్వహిస్తే.. రాలేదని దుయ్యబట్టారు రేవంత్ . హైదరాబాద్ కు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వస్తే ఈటల వచ్చారు కానీ కిషన్ రెడ్డి రాలేదని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అఖిల పక్షంపై ఆలస్యంగా సమాచారం ఇచ్చారనే అనుకుందామని.. మరి ఖట్టర్ కూడా ముందుగా సమాచారం ఇచ్చి వచ్చారా అని సెటైర్లు వేశారు. రాష్ట్రాలను కేంద్ర సమానంగా చూడటం లేదని అంటూ గుజరాత్‌కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారని, తెలంగాణ కు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత.. తిరిగి కేంద్ర తమకు కేటాయిస్తున్న నిధులపై తాన చర్చకు సిద్ధమని పేర్కొన్నారు రేవంత్ ..

## దేశ వ్యాప్తంగా చైతన్య విద్యా సంస్థలపై ఐటి దాడులు

పలువురు తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి భారీగా ఫిర్యాదులు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వ అధికారులు ఏకకాలంలో దేశంలోని పలు నగరాలలో ఉన్న ఈ కాలేజీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. అదేవిధంగా పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని అన్నారు. .

**ప్రభుత్వ తీరు దారణం**

కళ్ల ముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా పోయిన కాంగ్రెస్ సర్కారు తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులే కాదు, రాష్ట్ర ప్రజలు కూడా అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఈ దాష్టీకానికి విద్యాశాఖ మంత్రిగా విఫలమై, హెూంమంత్రిగా కూడా అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. కేవలం 14 నెలల వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయని పేర్కొన్నారు.

## ఆటో దొంగ అరెస్టు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆటో చోరీ చేసిన దొంగను అరెస్టు చేసినట్లు 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. ఈ నెల 5న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన అమృత్వార్ మోహన్ తన చిన్నమ్మ డెలివరీ కోసం వచ్చారు. హాస్పిటల్ పార్కింగ్ ఏరియాలో ఆటో నెంబరు ఏపీ 25 ఎక్స్ 7921 ను పార్కు చేసి మరుసటి రోజు 6వ తేదిన ఉదయం వచ్చి చూసే సరికి తన యొక్క ఆటోను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని పోయారని గుర్తించి 1వ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సోమవారం మధ్యాహ్నం 1వ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోధన్ బస్టాండ్ లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా బర్కత్ పూరకు చెందిన ఖలీద్ బిన్ మహ్మద్ ఆటోను పట్టుకుని పత్రాలు పరిశీలించగా అనుమానం వచ్చి విచారించగా ఆటో దొంగిలించినట్లు గుర్తించారు. ఆటోను స్వాధీనం చేసుకుని ఖలీద్ బిన్ మహ్మద్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్ హెచ్ వో తెలిపారు.

## ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెండ్..

### విద్యార్థులను హింసిస్తే కఠిన చర్యలు తప్పవు..

**అక్షరవిజేత,కంగ్టి :**




కంగ్టి కస్తూర్బా పాఠశాలలో జరిగిన ఘటనపై జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు కఠిన చర్యలు చేపట్టారు. 8 మంది విద్యార్థులను అకారణంగా కొట్టినందుకు గణితం సీఆర్పీ కే. సురేఖ, పీఈటీ ఎన్. రేణుకలను విధుల నుంచి తొలగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలపై హింసను ఏమాత్రం సహించబోమని, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని, వారికి భద్రత కల్పించడం తమ ప్రధాన బాధ్యత అని జిల్లా విద్యాధికారి స్పష్టం చేశారు.విద్యార్థులను హింసించడం తీవ్ర నేరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలని, వారిపై దౌర్జన్యం ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. ఈ ఘటన అనంతరం పాఠశాల యాజమాన్యం కూడా ఉపాధ్యాయులకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించింది.ఇదే సమయంలో, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపడతామని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# దద్దరిల్లిన పార్లమెంట్

ఎంఓయూపై సంతకం చేసేందుకు మొదటి అంగీకరించిన తమిళనాడు ప్రభుత్వం ఇప్పుడు వైఖరి మార్చుకుందన్నారు. కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్ సహా పలు బీజేపీయేతర రాష్ట్రాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయన్నారు. ఈ పథకంపై ఎంఓయూపై సంతకాలు చేయడానికి మరో 20 రోజులు మాత్రమే గడువు ఉందని చెప్పారు. తమిళనాడు విద్యార్థుల సంక్షేమం పట్ల డీఎంకేకు నిజాయితీ లోపించిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును వారు నాశనం చేస్తున్నారని అన్నారు. "భాషాపరమైన అవరోధాలు కల్పించడం ఒక్కటే వారి పని. వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. రాద్ధాంతం చేస్తున్నారు. అది అప్రజాస్వామికం, అనాగరికం" అని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకం అవగాహన ఒప్పందంపై సంతకం చేయాలని, అలా చేస్తే ఎన్ఈపీ 2020ని అమలు చేస్తుందని అన్నారు. ప్రతిగా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని పేర్కొన్నారు. దీంతో డీఎంకేతో సహా ప్రతిపక్షాలు ఒక్కసారిగా పోడియం వద్దకు దూసుకొచ్చి ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి, మంత్రి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాల హెూరెత్తించారు. దక్షిణాది రాష్ట్రాలను బలిపశువులను చేయడాన్ని ఆపాలని నినాదాలతో సభ దద్దరిల్లింది. దీంతో సభలో తీవ్రమైన గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు. అనంతరం డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ మంత్రిపై హక్కుల తీర్మానం ప్రవేశపెతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఈపీపై సంతకం చేయకపోతే, త్రిభాషా విధానాన్ని ఆమోదించకపోతే, తమిళనాడులో పాఠశాల విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.2,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేయమని కేంద్రం చెప్పడం దారుణమన్నారు. ఎన్ఈపీపై డీఎంకే ప్రభుత్వం ఆందోళనలు లేవనెత్తుతుందని, ఆ విధానాన్ని పూర్తిగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు సంబంధించిన నిధులను ఎన్ఈపీతో అనుసంధానించకూడదని అన్నారు. తమ వైఖరిలో మార్పు ఏమీ లేదని, మంత్రి తమను అబద్ధాల కోరులు, అనాగరికులు అని అనడం సిగ్గు చేటని విమర్శించారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడారని, తాము ఏ భాషకూ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ తమను అనాగరికులు అని పిలవడం దారుణమని, దీనిపై తమ నాయకులతో చర్చించి మంత్రిపై ప్రివిలేజ్‌మోషన్ ఇస్తామని అన్నారు.

తమిళనాడు మూడు భాషల విధానాన్ని అంగీకరించకపోవడంపై సామాజికంగా, రాజకీయంగా ఏకాభిప్రాయం ఉందని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం అన్నారు. తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడాన్ని ఎప్పటికీ అంగీకరించదని, రెండు భాషల ఫార్ములానే తాము అంగీకరిస్తామని అన్నారు. తమిళనాడులో బీజేపీ పదే పదే ఓటమి చెందుతుందని, అయినప్పటికీ తమ సెంటిమెంట్లను గౌరవించడానికి ముందుకు రావటం లేదని ఎద్దేవా చేశారు. దక్షిణాది ప్రజలకు సమాన గౌరవం ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. కేంద్ర మంత్రి అసభ్యకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తమిళు లను అనాగరికులు అని అనడం దారుణమని ధ్వజమెత్తారు. ఈ పదం భారత దేశం గురించి బీజేపీ ప్రభుత్వ ఆలోచనను స్పష్టం చేస్తోందని, ఇది ఖండించతగినదని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా అందరం గొంతెత్తుతామని, తమిళ ప్రజలందరికీ సమాన గౌరవం ఇవ్వాలని మేము కోరుకుంటున్నామని అన్నారు. సరిగ్గా సమాధానం చెప్పడానికి బదులుగా కేంద్ర మంత్రి తమిళులను అనాగరిక ప్రజలు అనడం సిగ్గు చేటని విమర్శించారు.

**ఓటరు జాబితాపై చర్చ జరగాలి రాహుల్ గాంధీ**

సభలో జీరో అవర్‌ను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించారు. ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలు డీఎంకే ప్రభుత్వంతో సహా వివిధ ప్రతిపక్షాలు పార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయన్న అంశాన్ని లేవనెత్తారు. దీనిపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఓటరు జాబితాలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని ఆయన తెలిపారు.

# ముగిసిన నామినేషన్‌ల ప్రక్రియ

**నామినేషన్ లు దాఖలు చేసిన అయిదుగురు**
**నామినేషన్ లు దాఖలు చేసిన అయిదుగురు**
**కాంగ్రెస్ తరుపును ముగ్గురు, సిపిఐ, బిఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరు**
**కాంగ్రెస్ నామినేషన్ కార్యక్రమానికి రేవంత్, భట్టి , మహేష్ హాజరు**
**అందరు అభ్యర్థులందరూ ఏకగీవ్రంగా ఎన్నికయ్యే అవకాశం**



**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు నేడు నామినేషన్ లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం లు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది ఎంఐఎం పార్టీ. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లకు మద్దతుగా ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి నలుగురు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి మాత్రమే పోటీలో ఉండటంతో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశం కనిపిస్తోంది. బిఆర్ఎస్ తమ అభ్యర్థిగా దాసోజు శ్రావణ్ కు అవకాశం ఇచ్చింది.

# ప్రజావాణికి 99 ఫిర్యాదులు

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 99పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ నిరుద్యోగులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగ నియాకాలు చేపట్టాలి
- నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ, కొడిగంటి మల్లికార్జున్ మాదిగ





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో భాగంగా

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను సోమవారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టగా ఈ దీక్షను వికారాబాద్ దళిత సంఘం నాయకులు జగదీష్ ప్రారంభించారు. ఈ దీక్షలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ,జిల్లా ఉప అధ్యక్షుడు జగన్ మాదిగ,సీనియర్ నాయకులు బంటారం మండల ఇన్చార్జి భారత్ మాదిగ, శ్రీశైలం మాదిగ బంటారం మండలం అధ్యక్షులు, కొమ్ము శ్రీనివాస్ మాదిగ కులకచ్చర్ల మండల అధ్యక్షులు, రాజు మాదిగ దారూర్ మండలం ఇన్చార్జి తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వికారాబాద్ మండల ఇంచార్జి మధు మాదిగ, మాదిగ,అనిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పిఎం విశ్వకర్మ పథకాన్ని పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**


సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు.

సోమవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్ లో విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి స్వానిధి పథకం అమలు, పురోగతిపై వివిధ శాఖల అధికారులు, పథకం అమలు కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ సుధీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి తదితర 18 రకాల చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సి.ఎస్.సి కేంద్రాల ద్వారా విశ్వకర్మ చేతి వృత్తుల వారు దరఖాస్తులు చేసుకునే విధంగా అదేవిధంగా అధికంగా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రుణాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిబిసిడిఓ కే ఉపేందర్, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామ స్వామిని దర్శించుకున్న మ్యాకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవాలయం లో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి సోమవారం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రతేజ పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఈ సందర్బంగా మాట్లాడుతూ అందరికి శ్రీ సీతారామ స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ వార్షికోత్సవ వేడుకలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు హరి పంతులు, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్,నాయకులు నరేందర్ రెడ్డి దొడ్డ చారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ అధికారులు




**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలను సందర్శించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఇతర పోలీస్ అధికారులు ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బంది కి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.



# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసి న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 54 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా మరియ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొనకంటి వెంకన్న సుదర్శన, కలశ సహిత రాజగోపుర వైభవం







**అక్షరవిజేత మామడ:**

మండలం లోని పొన్కల్ గ్రామ ప్రసిద్ధ గోదా సమేత మహాలక్ష్మి వేంకటేశ్వరాలయం లో సోమవారం బ్రాహ్మీ ముహూర్త సమయాన అర్చక పురోహితుల వేదమంత్రోచ్చారణ ల మధ్య మంగళవాయిద్యాల మేళతాళాల నడుమ,భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగుతుండగా సుదర్శనచక్ర,రాజగోపుర కలశ ప్రతిష్టాపన వేడుకలు అత్యంత వైభవం గా జరిగాయి.ప్రతిష్టాపన అనంతరం వేద పండితులు స్వామి వారి కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించి విశేషం గా తరలి వచ్చిన భక్తులకు ఆశీర్వచనం అందజేశారు.ఇట్టి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని ఆద్యంతం డీసీసీబీ డైరెక్టర్ హరీష్ కుమార్ పర్యవేక్షించి గ్రామస్తులకు మరియు ఆలయ కమిటీ వారికి దిశానిర్దేశం చేశారు. దాతలు పెద్దయెత్తున స్పందించి తమ శక్తి మేర విరాళాలు అందజేసి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ ఇప్ప రవీందర్ రెడ్డి మరియు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి లు నిర్వహించఆరు తదనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. నిర్మల్ ఎంఎల్ఏ మహేష్ రెడ్డి,దేవాదాయ శాఖ మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు,టీఆర్ఎస్ నాయకులు రాంకిషన్ రెడ్డి,కాలగిరి గంగారెడ్డి ఇతర నాయకులు తదితరులు ఆలయాన్ని సందర్శించిన వారి లో వున్నారు.

# చిట్టి చేతులు...పెద్ద సాయం!



**అక్షరవిజేత మామడ:**

లెప్రా సొసైటీకి కుష్టు నివారణ కోసం చిన్నారులు సహృదయంతో ముందుకు వచ్చి కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆపన్న హస్తం అందించారు. మండలం లోని పొన్కల్ గ్రామం లో శ్రీ సాయి అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు చేయిచేయి కలిపి తల్లిదండ్రుల సహాయం మరియు స్కూల్ టీచర్ల సహకారంతో విరాళాలు సేకరించి కుష్టువ్యాధి,అంగవైకల్యం నివారణకు ఇరవై రెండువేల రెండు వందలు లెప్రాసొసైటీ సంస్థకు సొమవారం రోజున ప్రధానోపాధ్యాయులు సిలివేరి.అశోక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ చదువుతో పాటు సామాజిక స్పృహ, బాధ్యతల పట్ల విద్యార్థి దశ నుండే నేర్చుకోవటం చాల సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు తాళ్లపెల్లి శేఖర్,సిబ్బంది మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి

**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్లో సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతిని టి పి టి ఎఫ్, పిడిఎం, బి డి ఎస్ ఎఫ్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ నాయకులు సత్తయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3%-% 1897 మార్చి 10 భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి.ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1 న పూణేలో మొట్టమొదటగా



బాలికల పాఠశాలను ప్రారంభించింది.

కుల వ్యవస్థకు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతంపణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు ఫూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశం లో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. మూలం అవసరం పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడిఎం జిల్లా నాయకులు దుర్గారాం, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్, తెలంగాణ ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు పడిగే ప్రశాంత్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర కృష్ణ, అంబటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశానికి తాకేలా అక్రమ భవనం


## ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండ భవనం నిర్మిస్తున్న బిల్డర్



**అక్షర విజేత రాజేంద్రనగర్**

గండిపేట్ మండలం మణికొండ మున్సిపల్ పరిధి శ్రీలక్ష్మి నగర్ కాలనిలో టి.ఎస్.బి.పాస్,కు పంగనామాలు పెడుతూ ఓ బిల్డర్ తన ఇష్టానుసారంగా ఆకాశానికి తాకేలా భారీ భవన నిర్మాణం,ఎధేచ్ఛగా జరుపుతున్నాడు మున్సిపల్ నుండి అనుమతులు పొందింది ఒకేత్తయితే, నిర్మాణం మరో ఎత్తు నిర్మిస్తున్నాడు.ఇలా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికోడుతూ అధికారులకు సవాల్ విసురుతూ తన ఇష్టానుసారంగా భవన నిర్మాణాన్ని నిర్మిస్తున్నాడని స్థానికులు అంటున్నారు. తక్షణమే ఈ భవన నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే భవన నిర్మాణాన్ని చేపట్టేలా అధికారులు కట్టడి చేయాలని కోరుతున్నారు.

# బడ్జెట్ ప్రవేశ పెట్టిన మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు



## వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన మున్సిపల్ పాలకవర్గం సభ్యులు



**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్దిపేట మున్సిపాలిటీ 2024-25 రివైజ్డ్ బడ్జెట్ మరియు 2025-26 అంచనాల బడ్జెట్ ను మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ప్రవేశ పెట్టగా పాలకవర్గం సభ్యులు బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఇట్టి బడ్జెట్ సమావేశానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు గరిమా అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు ,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పూల మొక్కలు అందజేశారు.మున్సిపల్ జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ వెంకట్ రావు పాలకవర్గం సభ్యుల సమక్షంలో బడ్జెట్ ప్రసంగం చేశారు. మొత్తము అంచనా వేసిన ఆదాయం 2025-26 సంవత్సరానికి గాను రూ 75 కోట్ల 19 లక్షల 08 వేలు కాగా 2025 -26 ఆర్థిక సంవత్సరానికి చేయబోయు వ్యయం రూ 75 కోట్ల 14 లక్షల 06 వేలుగా కేటాయించారు. మరియు మిగులు బడ్జెట్ 5 లక్షల 02 వేలుగా కేటాయించడం జరిగింది. బ్యాలెన్స్ బడ్జెట్ నుండి 1/3 వంతు వెనుకబడిన మురికి వాడల,విలీన గ్రామాల మొదలగు మౌళిక వసతులఅభివృద్ధికి 93.00 లక్షలు కేటయించారు.మొత్తము బడ్జెట్ లో 10 శాతం 4.41 కోట్లు హరిత బడ్జెట్ కు కేటయించారు.ఇట్టి బడ్జెట్ సమావేశంలో కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ డీ ఈ ప్రేరణ పాండా, ఏ.ఈ లు,ఆర్. ఓ మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 9మందికి రూ.14,000/- వేల జరిమానా

**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ? 14,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ మూడవ మహాసభలను విజయవంతం చేయాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ శంకర్



అక్షర విజేత ,గణపురం

గణపురం తెలంగాణ ప్రజా ఫ్రంట్ మూడవ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ శంకర్ అన్నారు.మండలంలోని చెల్పూర్ గ్రామంలోని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభ కరపత్రం ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ. ఈనెల 16న భూపాలపల్లిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతల రాజన్న భవన్ లో మహాసభలు జరుగుతాయని తెలిపారు.ఎన్నో పోరాటాల ఫలితంగా కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ప్రజల ఆశలు అడి ఆశలైన వేళమలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసిందని తెలిపారు.ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా మూడో మహాసభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు కార్మికులు కర్షకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు రౌతు లక్ష్మి, బొమ్మిడి శంకరి, గంజి భద్రమ్మ, భామల్లపల్లి రమేష్, ఒంటెడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులు ప్రారభించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

ప్రజా సంక్షేమ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం
జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు బబ్బూరిమల్లేష్ గౌడ్,
మండలపార్టీ అధ్యక్షుడు తాండకనకయ్య గౌడ్



అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం బావనందాపూర్ గ్రామంలో సోమవారం రోజు సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మండల పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సీసీ రోడ్ల పనులు ప్రారభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని,ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పనిని తప్పకుండా చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ర్యకం యాదగిరి,సుగుణాకర్ రెడ్డి,శివారెడ్డి,సిద్ధమొల్ల నర్సింలు,పాతూర్ మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,కృష్ణ,దేవేందర్,అశోక్,రాజు,నాగిరెడ్డి,హనుమత్‌రెడ్డి,క్రాంతికుమార్,లక్ష్మణ్,తిరుపతిరెడ్డి,గణేష్,కాశిరేడి పల్లి వెంకటేష్,రమేష్,దామరకుంట నర్సింలు,బీర్ బాల్ సింగ్,స్వామి,భిక్షపతి,స్వామి,నవీన్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమస్థాన్ పాపన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా భట్టు మోహన్ రాజు

అక్షరవిజేత,పాపన్నపేట





పాపన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా భట్టు మోహన్ రాజు, ఉపాధ్యక్షులుగా పి శ్యామ్ సుందర్, బి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి గా ఆకుల భాస్కర్, కోశాధికారిగా కె సంగమేశ్వర్, సహాయ కార్యదర్శులుగా టి శివశరన్ సింగ్, బి దుర్గాప్రసాద్, సలహాదారులుగా బి నాగరాజు, మిన్ పూర్ శ్రీనివాస్, ఎన్ బాలకిషన్, అంతు నర్సింలు, పి సుమన్, కార్యవర్గసభ్యులు గా ఎస్ బాలరాజు,ఎ శ్రీనివాస్,జగదీష్,పి శ్రీనివాస్,మల్లేశం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు మిన్ పూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికయిన కమిటీని పలువురు అభినందించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతా రామచంద్రస్వామి రథోత్సవం

- కనుల పండుగగా డప్పు చప్పులతో స్వామివారి ఊరేగింపు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు ,
- భక్తులతో కిటకిటలాడిన పాములపర్తి



అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా చివరి రోజు సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి పుష్ప రథోత్సవం,ఊరేగింపుగా అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో నృత్యాలతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కనుల పండుగగా నిర్వహించారు.శ్రీరామ్ జై రామ్ జై జై రామ్ అంటూ నినాదాలతో పాములపర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు యస్.హనుమంతరావు మాట్లాడుతూ మా గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి సుదర్శన శిఖర ప్రతిష్ట చేయడం మా పూర్వ జన్మ సుకృతం అని,ఎంతో ఆనందంగా ఉందని,భక్తులు,గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ స్వామివారి సుదర్శన చక్రాన్ని చూసి మోక్కడంతో వారి జన్మ ధన్యమవడంతో పాటు సకల పాపాలు తొలగి,స్వామివారి కృపా కటాక్షాలు పొందుతారని తెలిపారు.మురికి శ్యాంసుందర్ రావు,మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వార్షికోత్సవంలో భాగంగా సుదర్శన శిఖర ప్రతిష్ట చేయడం చాలా సంతోషకరంగా ఉందని,చివరి రోజు స్వామివారి రథోత్సవం పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు చేస్తున్నామని తెలిపారు.అనంతరం ఊరి మధ్యలో దండకం%అ% నిర్వహించారు.అనంతరం పులిహోర ప్రసాద వితరణ కార్యక్రమం ప్రసాద దాతలు బెల్దే నాగేందర్,గచ్చుబాయి వెంకటేష్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేశాయి రాజశేఖర శర్మ,కార్తీక్ శర్మ,చకిలం పుండరీకం,బెల్దే కృష్ణమూర్తి,బేతి వెంకటరెడ్డి,బేతి నరేందర్ రెడ్డి,బేతి కిష్టారెడ్డి,అర్థం లక్ష్మణ్,తలకొక్కుల రాములు,గచ్చుబాయి సాధుల్ల గౌడ్,బెల్దే అశోక్,చకిలం రమేష్,బెల్దే నరేష్,క్రాంతి కుమార్,ఉప్పరి నర్సింగరావు,కాచం శ్రీనివాస్,సూర రమేష్,బేతి మధుసూదన్ రెడ్డి,ఎడెల్లి మల్లేశం,కిష్టగౌడ్,తలకొక్కుల ప్రభాకర్,దుర్గాప్రసాద్ గౌడ్,తాండ శ్రీనివాస్ గౌడ్,మంగి కిషన్,జుట్టు సుధాకర్,మ్యాకల శ్రీనివాస్,బేతి భాను ప్రకాష్ రెడ్డి,జర్నలిస్ట్ ముమ్మడి దొడ్డచారి,గాంధాల వెంకటేష్,సోమ వెంకటేశం,అంబు గౌడ్,ఉప్పరి నరేష్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భక్త బృందం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు

**చొప్పదండి నియోజకవర్గం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి రూ.200కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**

అక్షర విజేత చొప్పదండి:

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్ గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 200 కోట్లు



మంజూరు చేసిన సందర్భంగా సోమవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి సర్కారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు కృషిచేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాసి బుచ్చయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వేముల భాస్కర్,తోట సంధ్యా కరుణాకర్ ,బుర్గు గంగన్న, సత్తు కనుకయ్య, వంగళ పరంధాములు, దోర్నాల శ్రీనివాసరెడ్డి,పడ్నాల రాజన్న, గుజ్జుల బాపు రెడ్డి,గరిగంటి కరుణాకర్, పెంచాల చందు, బొడ్డు మహేష్,అట్లా రాజశేఖరరెడ్డి , వేముల అంజి, గంగాధర సుదర్శన్, మ్యాక వినోద్, మంత్రి మహేందర్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**417 విద్యార్థులు గైర్హాజరు**
**ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. మొత్తం 417 మంది విద్యార్థులు గైర్హాజయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 16,297మంది విద్యార్థులకు గాను15,880 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.4శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నుండి విశ్వేశ్వర్ బృందం పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. జిల్లాలో మొత్తం 57పరీక్ష కేంద్రాలకు గాను 51పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్ లు,హై పవర్ కమిటీ,బల్క్ అధికారి,కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని ఆర్యనగర్,వినాయకనగర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు,డిచ్పల్లి మోడల్ జూనియర్ కళాశాల,డి చ్ పల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిచ్పల్లి లోని ఎస్పిఆర్ జూనియర్ కళాశాలను,ధర్మారంలోని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల,వెక్టార్ జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 7 జూనియర్ కళాశాలలు,పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య,రజీయుదిన్ అస్లాం,కనకమహాలక్ష్మి 9 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య,బాలాజీ యమున బృందం 20 పరీక్ష కేంద్రాలను,సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష

## పార్థివేశ్వర స్వామి దేవాలయంలో గోటితో వడ్లను ఓలిచారు
## తలంబ్రాల్లో పాల్గొనడం మా అదృష్టం అన్న భక్తులు
## రామయ్య కల్యాణానికీ తలంబ్రాలు సిద్ధం చేపిస్తున్న రామకోటి రామరాజు







**అక్షర విజేత గజ్వేల్:**

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో సోమవారం నాడు పార్థివేశ్వర స్వామి దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. భక్తులందరు 3గంటల పాటు రామనామ స్మరణ చేసి భక్తితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి అక్కడే సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కి అందజేశారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు.

భక్తులు గోటి తలంబ్రాలు ఓలిచి వారు మాట్లాడుతూ భద్రాచల రామయ్య కల్యాణానికి ఉపయోగించే తలంబ్రాలలో మాకు అవకాశం కల్పించిన రామకోటి రామరాజు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాముణ్ణి కండ్లలో నిలుపుకొని చేతులతో ఓలిచి కళ్యానానికి అందించే భాగ్యం ఎన్ని జన్మల పుణ్యమో అన్నారు.

ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరెన్నో మాచే నిర్వీహించాలని భక్తులు పదే పదే కోరారు.

ఈ కార్యక్రమంలో పార్థివేశ్వర దేవాలయం కమిటీ వారు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే లో 10 ఫిర్యాదులు స్వీకరణ...
## ఎస్పీ మహేష్. బి. గితే...

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి. గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.




# ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలకై పోరాడుదాం



కామ్రేడ్ రాయల సుభాష్

**అక్షర విజేత గరిడేపల్లి**

చంద్రబోస్ ( రవన్న ) 9 వా వర్ధంతి సభ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 11వ తారీకు ఈ నెల ఖమ్మం లో జరగబోతున్నది పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ అన్నారు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అతివాద, మితవాద చీలిక వాదానికి వ్యతిరేకంగా దృఢంగా పార్టీని ఐక్యంగా నిలబెట్టిన విప్లవ ఉద్యమ అగ్ర నాయకుడని, 1969 మే లో బత్తుల వెంకటేశ్వరరావు రవి పేర్లతో కొనసాగుతూ ఎన్కౌంటర్ లో అమరుడు అయినాడు అని అతని పేరు నీ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న గా మార్చుకొని పార్టీలో కొనసాగినాడు అని, 1972లో చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో ప్రతిఘటన పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడని, గోదావరి లోయ గిరిజన రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించాడు అని సుదీర్ఘకాలంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా నాయకత్వం వహించాడని, కేంద్రకం టీ సభ్యుడిగా పనిచేశాడని, రవన్న మరణించిన సంవత్సరం నీ రవన్న స్మారక సభ్యత్వం సంవత్సరం గా పిలుపునిచ్చింది అని రవన్న కేంద్రీకృత ప్రజాస్వామిక సూత్రాన్ని మాటల్లోనూ చేతల్లోనూ ఆచరించి చూపిన విప్లవ ఆదర్శ నాయకుడు ని, విప్లవ ఉద్యమంలో సజీవమైన రాజకీయ భిన్న అభిప్రాయాలు సహజంగా ఉంటాయని వాటినన్నిటిని పక్కన పెట్టి ప్రజా ఉద్యమాలే ధ్యేయంగా ప్రజల ప్రాణంగా అలుపెరగని పోరాట జీవి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అంతటి మహానియుని తొమ్మిదవ వర్ధంతి సభను పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఆ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం

# నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయి చైతన్య బాధ్యతల స్వీకరణ




**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా పోతరాజు సాయి చైతన్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2016ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన సాయి చైతన్య మొన్నటి వరకు నార్కొటిక్స్ విభాగం ఎస్పీగా పనిచేశారు. ఇటీవల రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ ల బదిలీ సందర్భంగా సాయిచైతన్యను నిజామాబాద్ సీపీగా నియమించిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం నగరంలో ప్రసిద్ధ నీలకంఠేశ్వర దేవాలయంలో సతీసమేతంగా కొత్త పోలీస్ కమిషనర్ పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీగా బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తానని కొత్త కొత్వాల్ పోతరాజు సాయి చైతన్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్యను జిల్లా పోలీస్ అధికారులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# గర్శకుర్తి మండలాన్ని అడ్డుకున్నది బిఆర్ఎస్ నాయకులే

## బూరుగుపల్లి మండలం ఏర్పాటు కోసం గర్శకుర్తి మండలం ఏర్పాటు కాకుండా చేసింది మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్




**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి నియోజకవర్గం లో గర్శకుర్తి ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి విస్మరించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కాదా

రాజన్న సిరిసిల్లలోని వేములవాడ రూరల్,తంగళ్ళపల్లి, వీర్నపల్లి మండలాల ఏర్పాటుకు రాని సాంకేతిక అడ్డంకులు గర్శకుర్తి మండలం ఏర్పాటుకు ఎందుకు అడ్డు వచ్చాయో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ప్రజలకు వివరించాలి

గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్తశుద్ధితో ఉన్నారు

రాష్ట్రంలో మండలాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కాగానే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గర్శకుర్తి మండలం ఏర్పడుతుంది అనిటీపీసీసీ మీడియా %ఽ%కమ్యూనికేషన్ కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ మ్యాక వినోద్ అన్నారు

గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు కాకుండా అడ్డుకున్నది నాటి బిఆర్ఎస్ పాలకులే అని టీపీసీసీ మీడియా %ఽ%కమ్యూనికేషన్ కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ మ్యాక వినోద్ పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2005 లో గర్శకుర్తి కి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, 2019, 2023 ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గర్శకుర్తి ని మండల కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చి మరచిపోయింది నిజం కాదా అని ప్రశ్నించారు. గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు గ్రామస్తులు రిలే నిరాహార దీక్ష చేస్తే మండల కేంద్రం ఏర్పాటు చేస్తామని వారి చేత దీక్షను విరమింపజేసి న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆ తర్వాత పత్తా లేకుండా పోయాడని విమర్శించారు. కేవలం బూరుగుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడానికి గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు కాకుండా అడ్డుకున్నది మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్, తంగళ్ళపల్లి, వీర్నపల్లి మండలాల ఏర్పాటు సందర్భంగా అడ్డురాని సాంకేతిక నిబంధనలు గర్శకుర్తి మండలం ఏర్పాటుకు ఎందుకు వచ్చాయో బిఆర్ఎస్ నాయకులు వివరించాలని డిమాండ్ చేశారు. తమ రాజకీయ అవసరాల కోసం గర్శకుర్తి గ్రామస్తులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని దుయ్యబట్టారు. గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్తశుద్ధితో ఉన్నారని, రాష్ట్రంలో మండలాల ప్రక్రియ ప్రారంభం కాగానే గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తారని తెలిపారు. మాట ఇచ్చి మడప తిప్పని గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై చిల్లర వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోమని గ్రామ గ్రామాన అడ్డుకొని తరిమికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డు మహేష్, గంగాధర సుదర్శన్, రామంచ రాజు, శనిగరపు వెంకటేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగని ఐలయ్య



**అక్షర విజేత గజ్వేల్**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవ్ పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జగదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగని ఐలయ్య సోమవారం నాడు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం జంగాని ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ తాను పార్టీలో చేరుతున్నారని అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# శివంపేట మండలంలో జిన్నారం

# పెద్దగోని ప్రసాద్ గౌడ్ చేసిన సేవలు ఇప్పటికీ ఎప్పటికీ మర్చిపోలేనివి!





**హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్.!!**



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంపెద్ద గౌని ప్రసాద్ గౌడ్ మేజర్ గ్రామపంచాయతీ శివంపేట మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గూడూరు గ్రామం వాస్తవ్యులు మార్చి 10వ తారీఖున 2004 రోజున క్యాన్సర్ తో బాధపడుతు, చికిత్స పొందుతు జస్ లోక్ ఆస్పత్రి బాంబేలో చివరి శ్వాస విడిచారు. ప్రసాద్ గౌడ్ మరణించి నేటికీ 20 సంవత్సరాలు పూర్తి అయినాయని హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిన్నారం పెద్దగోని ప్రసాద్ ఒక మధ్య తరగతి కుటుంబానికి చెంది కూడా తన ఆర్థిక పరిస్థితులు తన మనుగడకే ఇబ్బందికరంగా ఉన్నా కూడా నిరంతరం ప్రజాసేవకు అంకితమై శివంపేట మండలంలోని గ్రామ గ్రామాల ప్రజలందరి గుండెల్లో చిరుస్తాయిగా నిలిచిపోయారు. తాను మొట్టమొదటి సారిగా మేజర్ శివంపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ గా వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన మహానుభావుడు. శివంపేట గ్రామంలో మంచినీటి కారణంగా మహిళలు ఒక కిలోమీటర్ వరకు ప్రయాణించి మంచినీళ్లు తెచ్చుకున్న రోజుల్లో మొట్టమొదటి ప్రాధాన్యత త్రాగే నీళ్లకు ఇచ్చి శివంపేట గ్రామంలో బోర్వెల్ ఏలాంటి, వాటర్ ట్యాంకు నిర్మించి ఒక్క సంవత్సరంలోనే శివంపేట గ్రామంలోని ప్రజలందరి దహార్తిని తీర్చిన మహనీయుడు. మీకు తెలుసు ఆ రోజుల్లో మహిళలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో రాత్రిపూట వాటర్ ట్యాంక్ వద్దనే నిద్రించేవారు. అలాంటి ప్రజాప్రతినిధులు చాలా అరుదు. ఒకవైపు రోడ్ల విస్తరణ మరోవైపు విద్యుత్ శక్తి అభివృద్ధిలో తన వంతు కృషిచేసి విజయాన్ని సాధించారు. ప్రతి తాండాకు రోడ్ల నిర్మాణము చేస్తూ ప్రతి తాండాలో ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగినది. ప్రతి తండాల్లో ప్రాథమిక పాఠశాల భవనాలను ప్రసాద్ హయాంలోనే నిర్మించడం జరిగింది గిరిజన మహిళలకు గిరిజనులకు, అండదండగా ఉ ంటూ వారి అవసరమైన వ్యవసాయ సంబంధమైన ప్రభుత్వం నుండి అందే అన్ని సహకారాలుత అందేటట్లుగా చూశారు. ప్రతి గ్రామంలో బోర్వెల్ వేయించారు. గూడూరు శివంపేట గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఒకవైపు వైద్యాలయాలు, రెండవ వైపు పాఠశాలలు అభివృద్ధి చేశారు. యువకులకు ప్రోత్సాహాన్ని అందించారు. విద్యార్థులు యువకులు క్రీడలలో రాణించేలా చర్యలు తీసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామ గ్రామాల్లో ప్రసాద్ చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ఒక ఉదాహరణ చెప్తాను ప్రసాద్ పెళ్లి జరిగే సమయంలోనే తాను నివసిస్తున్న గదికి కలుపులు లేనందువల్ల, గ్రామపంచాయతీ - వద ఉన్న తలుపులు తెచ్చి బిగించమని నేను సలహా ఇస్తే లేదన్న ప్రజల ఆస్తిని ఆశించకూడదు అనగా, మా సొంత డబ్బులతో తలుపులు చేయించడం జది. తాను బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నా తన ఆరోగ్యాన్ని కూడా టెక్కచేయకుండా తనకు మందుల గురించి ఇచ్చిన డబ్బులు కూడా ప్రజాసేవకు వెచ్చించేవారు. తనకు ఒక షర్టు కుట్టించుకోవాలన్న ఇబ్బందికరంగా ఉండేది. అట్టి పరిస్థితుల్లో పెళ్లి అయిన ఒక మాసంలోనే క్యాన్సర్ బయటపడి సేనా కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. శిపంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణము. ట్రాన్స్ఫార్మర్ల నిర్మాణము, పోస్ట్ ఆఫీస్, బైబ్రరీలు రోడ్లు ప్రశుశాలలు వైద్యశాలను తన స్వశక్తితో ప్రభుత్వం నుండి రావలసిన నిధులను సేకరించి అభివృద్ధి పరిచారు. ఈ ప్రాంతంలో ఈరోజు హై టెన్షన్ లైన్ ఒదంటే అది ప్రసాద్ యొక్క అవిరళ కృషి అనాడు కల్వకుంట్ల చంద్రశేఖర్ గారు విద్యుత్ శాఖ మంత్రిగా ఈ ప్రాంతం నుంచి ప్రయాణిస్తున్నప్పుడు రాస్తారోకో చేసి వారికి నివేదించి, అప్పటికప్పుడు ఎస్టీ లైన్ వేయించి రైతులు తమ వ్యవసాయానికి సరిపోయేలా విద్యుశక్తిని అందించడానికి కృషి చేశారు. ప్రసాద్ పరమపదించిన వెంటనే ఒక న్యాయవాదిగా ప్రసాద్ కుటుంబానికి పెద్ద సోదరునిగా ఎంతో వేదనకు గురై ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ప్రజాక్షేమమే ఉద్దేశంతో 2004లో ఉన్నారం పెద్ద గౌని ప్రసాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించడం జరిగింది. ఆ రోజు నుండి నేటి వరకు నిరంతరంగా మా చేతనైనంతవరకు మాకు తోచిన విధంగా ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నాము. మేము చేసే కార్యక్రమాలు నిస్వార్థంగా రాజకీయాలకు అతీతంగా చేస్తున్న కార్యక్రమాలు మాలో మా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మా సొంత మేనల్లుడు వై రమలు గౌడ్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినప్పటి నుండి నా వెంట ఉండి సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చారు. రమణ గౌడ్ ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రసాద్ ట్రస్ట్ చేసి కార్యక్రమాలకు రాజకీయ వ్యవహారాలకు ఏలాంటి సంబంధం లేదు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించవలసిందిగా తెలియజేస్తున్నాను. ప్రసాద్ సేవా కార్యక్రమంలో భాగంగా 100 కార్యక్రమాలు చేసాము అవన్నీ ఇక్కడ వివరించలేను. ముఖ్యంగా పాఠశాలల అభివృద్ధి, చెంది గ్రామంలో పరిశుద్ధ మంచినీటి ప్లాంట్ నిర్మాణం. గూడూరు శివంపేట పోతులబొగుడ గ్రామాలకు రెండుసార్లు డస్ట్ బిన్స్ అందించడం, వివిధ గ్రామపంచాయతీలో మొక్కలు నాటడం జరిగినది, శివంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో మొక్కలు నాటి ట్రీగార్డులు బిగించి సంరక్షించినందువల్ల ఈనాడు మొక్కలు పెరిగి ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రసాద్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు రెండు లక్షలు వెచించి మూడు గదుల నిర్మాణం చేయడం జరిగింది. ఆ విషయం మీకు తెలుసు. హై స్కూల్లో 8వ తరగతి 9వ తరగతి పిల్లలకు స్టీల్ బెంచీలు అందించడం జరిగినది. న్యూలుకు మైక్ సెట్ ని కూడా అందించాం. ప్రతి సంవత్సరము విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండే స్కాలర్షిప్లై ఇవ్వడము నోట్ బుక్ ల పంపిణీ స్కూల్ బ్యాగుల పంపిణీ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాం శివ్వం పేట హైస్కూల్లో మండల స్థాయిలో గల పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 40 మందికి ఒకేసారి ప్రోత్సాహకాలు అందించిన విషయం మీరు అందరికీ తెలుసు, జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి మండల స్థాయి ప్రజలకు 20 మంది నిపుణుల డాక్టర్ ద్వారా ఉచిత సేవలు అందించి ఉచిత మందులు ఇవ్వడం జరిగినది. గూడూరు గ్రామంలో మూడు రోజులు నిరంతర నేత్ర శిబిరము నిర్వహించి శివంపేట గూడూరు గ్రామ ప్రజలకు నేత్ర శిక్షతో పాటు ఉచిత కళ్ళద్దాలు అందించిన విషయం మీకు తెలుసు, శివంపేట గూడూరు గ్రామంలో పలుసార్లు దుప్పట్ల పంపిణీ చేశాం. నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నాం. గూడూరు గ్రామంలో ఎన్నోసార్లు వృద్ధులైన వారికి వస్త్రాలు అందజేశాం. పండుగ సమయంలో ముస్లిం సోదరులకు పండుగకు సరి పడే సరుకులు అందించాం. మరియు నూతన వస్త్రాలు కూడా అందించడం జరిగింది. రకరకాల వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి కూడా మా వంతు సహకారం అందించాం. ఎన్నోసార్లు గూడూరు గ్రామంలో గృహిణులకు మహిళలకు బహుమతులను అందజేశాం. కస్తూర్బా స్కూలును దత్తత తీసుకోని పాఠశాలలో సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించాం. సోలార్ ఫెనిషింగ్ చేయించాం. ఎల్ఈడీ లైట్లు చేయించాం. ఉపాధ్యాయులకు సిబ్బందికి కుర్చీలు అందించాం. నిరంతరంగా అశోక్ కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ప్రసాద్ దారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహకాలు స్కూల్ ప్యాడ్స్ బిస్కెట్లు పళ్ళు లాంటివి అందిస్తున్నాం. నాణ్యతమైన విద్యను భవిష్యత్తులో నాణ్యతమైన క్రమశిక్షణతో కూడిన జీవితాలు ఏర్పరచుకునేలా సలహాలను అందిస్తున్నాం. ఇక ముందు అందిస్తాం గురూ గ్రామంలో 70 ఎద్దడి లైట్లు, ఎన్ని గ్రాములు 30 ఎల్లుండి లైట్లు వేయించడం జరిగింది. గురు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు 8 లక్షల రూపాయలను లోన్ కింద డ్రైనేజ్ పైపులు వేయడానికి ఆర్థిక సహాయం అందించడం జరిగినది. గూడూరు గ్రామంలో జోర్వెల్స్ ఏసి ప్రజల దహార్తీ కి శు ఫ్రై నీరు అందించడం జరుగుతుంది. అదేవిధంగా కస్తూర్బా స్కూల్ విద్యార్థులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అదే బోర్వెల్ ద్వారా నీళ్లు అందించడం జరిగింది. గూడు గ్రామంలో శివంపేట పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు బిగించిన విషయం మీకు. అందరికీ తెలుసు, నిరుపేదైన మహిళలు విద్యార్థులకు ఇల్లు నిర్మాణంతోపాటు కుట్టు మిషన్లు అందించడం జరిగినది. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఇక్కడ వివరించలేము మీకందరికీ తెలుసు మేము ప్రసాద్ ట్రస్ట్ 2004లో స్థాపించినప్పుడు తయారుచేసిన లోగోలో సర్వ మతాలను దృష్టిలో ఉంచుకొని చేసిన లోగో అందులో వైద్యాలయాలకు విద్యాలయాలకు దేవాలయాలు మసీదులు చర్చిలు తోబాటు తాగునీటి వ్యవసాయం ప్రకృతిని కాపాడే వృక్షాలు వృద్ధుల సంక్షేమం దృష్టిలో ఉ ంచుకొని చేసిన లోగో, మీరు ఇక్కడ ఉన్న వ్యానర్ పైన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. అప్పటి జిల్లా కలెక్టర్ దినకరన్ ద్వారా వెబ్సైట్, ప్రారంభించుకోవడం ఎప్పుడు అవకాశం ఉన్న ప్రజా సేవలో ముందుండి మా సొంత అవసరాలు వ్యవహారాలను పక్కకు పెట్టి మా కుటుంబాల సంక్షేమం పక్కకు పెట్టి ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నాము. ఈ మధ్యనే వయసు వల్ల ఆరోగ్య కారణాలవల్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ధర్మ సంబంధమైన సేవా కార్యక్రమం పై మాత్రమే దృష్టిని సారిస్తున్నాం ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులు అందించే సేవల్లాగా మేము సేవలు చేయలేం, మాకు సముచితం అనిపించిన సహాయాన్ని మాత్రమే మే అందించగలం అన్ని సందర్భాల్లో ప్రతి ఒక్కరికి సహాయం అందకపోవచ్చు ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకొని ముఖ్యంగా మరియు వ్యక్తిగతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం ఎంతో శ్లాఘనీయం ఆశించదగిన విషయం, మీలో చాలామంది యువకులు భక్తిపరులు కేవలం మంచి సద్గుణాలను కలిగి ఉన్నవారు ప్రసాద్ గౌడ్ అని అన్నారు .

## హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**అక్షర విజేత గరిడేపల్లి**

గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు 10వ తరగతి చెదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వెలిదండ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో పెన్నులు, పెన్సిల్, ప్యాడ్స్ ప్రోత్సాహకంగా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వెలిదండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాశెట్టి నర్సింహా రావు మాట్లాడుతూ మార్చి 21 నుండి జరిగే ఎగ్జామ్స్ కి అందురు సిద్ధంగా ఉండాలని భాగ చెందివి మంచి మార్కులు సాదించాలి అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వీసాల నాగరాజు, చెనగాని వెంకన్న, చెనగాని జగన్, ములకలపల్లి నాగరాజు, బెల్లంకొండ రఘు, కందుల వినోద్, చెనగాని సతీష్, ఆదూరి కార్తీక్, దూదిపాలా గోపి, గండు గోపి, మామిడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల ఆత్మహత్యా యత్నం



**పెట్రోల్ బాటిల్తో రైతుల ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం**


**రైతులను అడ్డుకున్న ఆదిభట్ల పోలీసులు**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్**

**మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం కొంగర రావిరాల (కొంగర కుర్దా) గ్రామానికి చెందిన రైతులు

సర్వేనెంబర్ 13 గల రైతుల పట్టా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్న భూమిలో ఇటీవల ప్రభుత్వం సర్వే ప్రకారం 13 నెంబర్ మీదుగా 300 ఫీట్ల రోడ్డు వేయుటకు ప్రభుత్వం సర్వే చేసి రైతులకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా మా అనుమతి లేకుండా మా వ్యవసాయ భూమిలో ఉన్న వరి మరియు కూరగాయల పొలంలోకి వచ్చి రోడ్డు సంబంధించిన పనులు చేస్తున్నారు మేము పోయి అడిగితే మమ్మల్ని మా పొలంలో నుండి బయటకు గెంటివేశారు. మా పంట పొలాలు కు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా భూమి లాక్కుంటున్నారు. ఆవేదనతో రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎదుట పెట్రోల్ బాటిల్తో ఆత్మహత్యం చేశారు పోలీసులు వచ్చి అడ్డుకున్నారు మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని లేకపోతే రైతులందరం ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు,



# తెలుగు రాష్ట్రాల్లో ప్రప్రథమంగా చొప్పదండి సొసైటీలో జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

**70చౌక ధరతో అన్ని రకాల మెడిసిన్స్ లభిస్తాయి..**
**ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలి**
**సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి**
**జనరిక్ మందుల షాపు ఏర్పాటుకు తోడ్పాటు అందించిన**
**ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సత్కరించిన సొసైటీ పాలక వర్గం.**






అక్షర విజేత,చొప్పదండి:

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే జనరిక్ మెడికల్ షాపు ను సోమవారం చొప్పదండి సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి ప్రారంభించారు. చొప్పదండి పరిసర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన ఔషధాలు అందించడానికి లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కట్టుబడి ఉందని, కేవలం చొప్పదండి మండలం వారే కాక చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఉన్న సహకార సంఘం మెడికల్ షాపును వినియోగించుకొని , తక్కువ ధరకు మెడిసిన్స్ పొందవచ్చని వెల్మ మల్లారెడ్డి అన్నారు. దేశంలోనే నెంబర్ వన్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం గా ఉన్న చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చవక ధరల నాణ్యమైన మందుల దుకాణం ప్రారంభించడం

ఆనందకరంగా ఉందని, ఇందుకు అనుమతులు రావడానికి అన్ని విధాలుగా సహకరించి సమన్వయం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి చొప్పదండి మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మోడీ ప్రభుత్వ జనరిక్ మెడికల్ షాపును మొట్టమొదటిసారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ లందరికీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలోమండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు, శాలువాలు కప్పిఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం భూంరెడ్డి, గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం. మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేశ్,మాజీ సర్పంచ్ లు వెల్మ నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి,రమణారెడ్డి, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతి రావు, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ,మంగళారపు మల్లారెడ్డి, సత్తూ నర్సయ్య, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య,మాజీ కౌన్సిలర్ లు, దండే కృష్ణ, మాదూరి శ్రీనివాస్ నలు మాచు రామకృష్ణ, రైతులు గుర్రం నంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు మల్లయ్య ,శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు. జనరిక్ మెడికల్ షాపు ప్రారంభానికి తోడ్పడ్డ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సత్కరించిన చొప్పదండి సొసైటీ చైర్మన్, పాలక వర్గం.

చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటులో తోడ్పాటు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు , చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సొసైటీ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి,

శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియ చేశారు.

## నేడు సిపిఐ సెమినార్ శతజయంతి ఉత్సవాలు

**భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయండిబి దత్తు నాయక్ సిపిఐ**



అక్షరజిత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ సిపిఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కమ్యూనిస్టు పార్టీ చారిత్రక నేపథ్యాన్ని పోరాటాల చరిత్రను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించడానికి మార్చి 11న జరిగే సెమినార్ ర్యాలీలలో అత్యధిక భారీ సంఖ్యలో ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గారు, ప్రొఫెసర్ హర గోపాల్ గారు, పాశం యాదగిరి గారు హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్, ర్యాలీలో వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి కె .రాజు, దేవేంద్ర గౌడ్ , ఎన్ యాదగిరి,బ్రహ్మాచారి రమేష్ యాదయ్య అర్జున్ తదితరులు పాల్గొన్నారు,

## బిసిటియు డైరీని ఆవిష్కరించిన జిల్లా జడ్జి కుంచాల సునీతా



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

బిసి ఉపాధ్యాయ సంఘం డైరీని జిల్లా జడ్జి కుంచాల సునీత సోమవారం ఆమె చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి ఉపాధ్యాయ సంఘం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్,కొట్టాల రామకృష్ణ,అసోసియేటడ్ అధ్యక్షులు ఎ.మోహన్,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,బిసిటియు మహిళా అధ్యక్షురాలు నునుగొండ విజయలక్ష్మి,మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్,రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సాధికారిత సంఘం బలోపేతానికే కమిటీల ఏర్పాటు



**ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్...**
**సిరిసిల్లలో బీసీ సాధికారత సంఘం కార్యాలయం ప్రారంభం..**



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

బీసీ సాధికారిత సంఘం బలోపేతానికే కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ తెలిపారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని శాంతి నగర్ బీసీ సాధికారిత సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు. ముందుగా సంఘం కార్యాలయాన్ని పొలాస నరేందర్ ప్రారంభించారు. అనంతరం నూతన కమిటీలను ఉద్దేశించి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా, పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య మాట్లాడుతూ బీసీలను జనాభా ప్రాతిపదిక పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని ముఖ్యంగా బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా, ఉద్యోగ పరంగా ఎదిగేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని బాలయ్య కోరారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా యువ అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జే శివరామ్ మాట్లాడుతూ నిరుద్యోగ బిసి యువతకు ఉద్యోగాలు ఇతర ఉపాధి అవకాశాలు విద్యలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రీయంబర్స్మెంట్ వంటి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంక్షేమం కొరకు బీసీ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని అన్ని రంగాలలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్, బీసీ నేత కందుకూరి రామ గౌడ్, నూతనంగా ఎన్నికైన పట్టణ గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుజ్జే శివరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి, యువత కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్, వెల్దండి సాయి కృష్ణ, మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల కావ్య, కొత్వాల్ ప్రమీల, ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ, కమిటీల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మూడు రోజులపాటు ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు బంద్



అక్షర విజేత,చొప్పదండి:

జిల్లావ్యాప్తంగా మూడు రోజులపాటు ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులను బందు చేస్తున్నట్లు చొప్పదండి ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ అసోసియేషన్ సంఘం నాయకులు ఎక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అనీఫ్ మహమ్మద్ ఆసిఫ్ సామల కిషోర్ రాయుడు తెలిపారు. ఈ మేరకు2024 -25 లోకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 10% నుండి25 % జిఎస్టి పెంచడం వల్ల కేంద్ర ప్రభుత్వంపై నిరసనగా మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులను పూర్తిస్థాయిలో బందు పాటిస్తున్నామని వారు తెలిపారు పెంచిన జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కలర్స్ ముడి సరుకుల ధరలు విపరీత స్థాయిలో పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు అందుకు నిరసనగా ఈనెల 12, 13, 14, రోజులలో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులను బందు చేస్తున్నామని తెలిపారు వినియోదారులు సహకరించాలని కోరారు పెంచిన జీఎస్టీని తగ్గించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్

అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) గా షర్ఫుద్దీన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికారులను బదిలీ, అలాగే డివిజనల్ పంచాయతీ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పరకాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫుద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కలిసి విధుల్లో చేరారు.

# మల్లికార్జున స్వామి ప్రధాన ఆలయనికి కడప ప్రతిష్ట..



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణంలో భాగంగా సోమవారం గర్భాలయానికి కడప ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌడ కుల సోదరులు, సంఘ సభ్యులు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తూ, గ్రామంలోని అన్ని కుల సంఘాలను కలుపుకొని ఆలయ నిర్మాణంలో ముందుకు వెళ్తున్నారు. ఈ ఆలయానికి చందుర్తి గ్రామ ఎన్నారైల తమ వంతు సహాయం చేశారు. ఇంకా ఈ ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ పెద్దలు, వివిధ కులాలకు సంబంధించిన అధ్యక్షులు పులి గంగయ్య, పులి సత్యం, చిలక పెంటయ్య, చిలుముల హనుమయ్య చారి, సిర్రం తిరుపతి, కత్తి తిరుపతి, గుగ్గిళ్ళ గంగాధర్, పులి నారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం



**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**ప్రజావాణి లో మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ...**

అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్ లో పెట్టవద్దని స్పష్టం చేశారు. కాగా ప్రజావాణి లో మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3, ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్డీఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డీసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీరావుపేట కు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తి కి 2, ఎస్సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగళ్లపల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీపీఓ, హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ లకు అట్రాసిటీ కేసులలో పరిహారం పంపిణీ..

**46 మందికి 36 లక్షల 87 వేల 500 లు బ్యాంక్ ఖాతాల్లో జమ...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లకు అట్రాసిటీ కేసుల కింద నష్ట పరిహారం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల ఆధారంగా మొత్తం 46 మందికి రూ. 36,87,500 పరిహారం వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ప్రకారం ముస్తాబాద్ మండలంలో 3, కోనరావుపేట మండలంలో 6, వేములవాడ అర్బన్, రూరల్ మండలంలో 12, సిరిసిల్ల మండలంలో 5, చందుర్తి మండలంలో 3, బోయినపల్లి మండలంలో 4, తంగళ్లపల్లి మండలంలో 5, గంభీరావుపేట మండలంలో 2, ఎల్లారెడ్డిపేట మండలంలో 2, ఇల్లంతకుంట మండలంలో 3, జగిత్యాల జిల్లాలో ఒకరికి పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో వివరించారు.

# ఆస్రా అనే మహిళా దారుణ హత్య



అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడలో సోమవారం ఈ దారుణమైన ఘటన చోటు చేసుకుంది. గజ్వేల్ సిఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం రిమ్మనగూడ లో మూసి ఉన్న పెట్రోల్ బంక్ లో సాదత్ ఉల్ అనే వ్యక్తి గత ఏడాదికాలంగా వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. అతని భార్య ఆస్రా (45) గత నాలుగేళ్లుగా హైదరాబాదులో ఒక లాయర్ వద్ద పనిచే చేసింది. ఈ సమయంలో మధ్యప్రదేశ్ కు చెందిన అస్లాం అనే బట్టల వ్యాపారితో పరిచయమై పెళ్లి చేసుకుని మధ్యప్రదేశ్ వెళ్లారు. విషయం తెలుసుకున్న భర్త సాదత్ ఉల్, అతని కుటుంబ సభ్యులు మధ్యప్రదేశ్లోని ఇండోర్లో నివాసం ఉంటున్న అస్లాం అస్రా లను కలిసి విషయం తెలుసుకుని ఇరు కుటుంబాలు అన్యోన్యంగానే బంధుత్వాన్ని కొనసాగిస్తున్నారు. గత రెండేళ్ల క్రితం ఆస్రా తనను రెండో భర్త అస్లాం వేధింపులకు గురి చేస్తున్నాడని ఫోన్ ద్వారా మొదటి భర్త సాదత్ ఉల్, తన పిల్లలకు సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇందూర్ పోలీస్ స్టేషన్లో అస్లంపై కేసు నమోదు చేశారు. కొద్ది రోజులకు అస్రా హైదరాబాద్కు వచ్చేసింది. గత రెండు రోజుల క్రితం అస్లాం హైదరాబాద్లోని అస్రా వద్దకు వచ్చాడు. తనతో రావాలని అస్లం అస్రాను బతిమిలాడాడు. దీంతో అస్రా అస్లాము తీసుకొని రిమ్మనగూడ పెట్రోల్ బంక్ లో ఉంటున్న మొదటి భర్త సాదత్ ఉల్ దగ్గరకు ఆదివారం వచ్చింది. తీవ్రంగా గాయాల పాలైన అస్రా అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీస్ సిఐ సైదా తన సిబ్బందితో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం వివరాలు సేకరించింది. నిందితుని కోసం పోలీసులు గాలిస్తున్నారు.





# రాజన్న ను దర్శించుకున్న రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అందర్నీ చల్లంగా చూడు స్వామి అంటూ స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారి వెంట ఫోటోకాల్ ఏఈఓ జి అశోక్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ లు ఉన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి**
**టైని స్కాలర్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ నాగసీత**
**కంపిటిషన్ లో 125 స్కూల్స్ నుండి 6500 పాల్గొన్న విద్యార్థులు**
**ఇంటర్ స్కూల్ కంపిటిషన్ నిర్వహించిన**

అక్షర విజేత రాజేంద్రనగర్

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని

టైని స్కాలర్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ నాగసీత అన్నారు.రాజేంద్రనగర్ మండలంలోని నంది ముసలై గూడలో గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఇంటర్ స్కూల్ కంపిటిషన్ లో టైని స్కాలర్స్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కంపిటిషన్ లో 125 స్కూల్స్ నుండి 6500 విద్యార్థులు పాల్గొన్నారు. టైని స్కాలర్ స్కూల్ నుంచి విద్యార్థులు పాల్గొని వివిధ రకాల పోటీలలో 70 మంది పిల్లలు బహుమానలు గెలుపొందారు.ఈ కంపిటిషన్స్ లో భాగంగా గెలుపొందిన టైనీ స్కాలర్స్ విద్యార్థులకు రాజేంద్రనగర్ ఎంఈఓ చేతులమీదుగా బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా టైని స్కాలర్స్ హై స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని వారు కోరారు. విద్యార్థులు తలుచుకుంటే అన్ని రంగాలలో రాణించడం సులభం అవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతి విషయంలో తెలుసుకొని ముందుకు సాగాలని భయపడకుండా అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని వారు కోరారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యాలు సాధించడానికి నిరంతరం కృషి చేయాలని వారు అన్నారు.



# మణికొండ పరిధిలో కడు దీన స్థితిలోని రహదారులు

**నీరు లేక నీటి టాంకర్లపై ఆధారపడుతున్న ప్రజలు**
**దోమల బేడదతో ప్రజలు అనారోగ్య పాలు**
**స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన**
**మణికొండ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల**





అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్, కుంభగల్ల ధనరాజ్, బొమ్ము ఉపేందర్నాధ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, సుమనళిని, భాను చందర్, బొద్దు శ్రీధర్ తది తరులు కలసి పుప్పాలగూడ ప్రాంత%శీ%లోని వినాయక్ నగర్ ఫేస్ 2 పరిసర ప్రాంతాలలో తిరిగి స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ గావించడం జరిగినది.

1. తెలంగాణ రాష్ట్రం లోనే పేరుగాంచిన మణికొండ పరిధిలో కడు దీన స్థితిలోని రహదారులు.

2. చెత్తా చెదారంలతో నిండి ఉన్న రహదారులు, పర్యవసానంగా దోమల బెడదతో ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారు.

3. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందువలన పొంగి పొర్లుతూ దుర్గంధంతొ బాధపడుతున్న ప్రజలు.

4. భూగర్భ జలాలు అడుగంటి బోరింగ్ లలో నీరు లేక నీటి ట్యాంకర్లపై ఆధార పడుతున్న ప్రజలు.

5. విద్యార్థుల పరీక్షల సమయంలో పద్ధతీ పాడు లేకుండా కరెంట్ కట్టింగ్లతో ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక తల్లి తండ్రులు ఆవేదనతో తెలియ పరచినారు.

కావున సంబంధిత అధికారులు సమస్యలపై వెంటనే స్పందించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగినది.



## నూతన గృహప్రవేశానికి హాజరైన గరిడేపల్లి ప్రెస్ క్లబ్ మిత్రులు.



అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి మండల కేంద్రంలో తోటి విలేకరి సుందరయ్య నూతన గృహప్రవేశానికి గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు కదారు వెంకటేశ్వర్లు .బిక్షం .ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ తాటికొండ లక్ష్మణ్. చాగంటి వీరయ్య కోశాధికారి విజయ్. గోరంట్ల శ్రీనివాస్ ఉపేందర్. లక్ష్మారెడ్డి . మచ్చ కృష్ణ .విజయ్ తమ విలేకరుల పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ ఒకతాటిపై నిలుస్తూ మంచి విలువలను సంప్రదాయాలను పాటిస్తూ అందరి మన్ననలను పొందుతూ కొత్త ఒరవడి సృష్టిస్తూ తోటి మిత్రుడు సుందరయ్యకు నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన గృహ ప్రవేశం



అక్షర విజేత గరిడేపల్లి

త్యనారాయణ స్వామి పూజలో హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి మండల కేంద్రమైన గరిడేపల్లి లో జర్నలిస్టు పెండెం సుందరయ్య గృహప్రవేశం సత్యనారాయణ వ్రతం పూజలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి స్వప్న దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పెండెం వీరయ్య గౌడ్, వెంకట్ రాములు బండ్ల గోపాల్ రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన నాయకుడు జిన్నారం పెద్దగోని ప్రసాద్ గౌడ్ !

అక్షర విజేత, శివంపేట.



శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఉన్నారం పెద్ద గౌని ప్రసాద్ గౌడ్ మేజర్ గ్రామపంచాయతీ శివంపేట మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గూడూరు గ్రామం వాస్తవ్యులు మార్చి 10వ తారీఖున 2004 రోజున క్యాన్సర్ తో బాధపడుతు, చికిత్స పొందుతు జస్ లోక్ ఆస్పత్రి బాంబేలో చివరి శ్వాస విడిచారు. జిన్నారం పెద్దగోని ప్రసాద్ ఒక మధ్య తరగతి కుటుంబానికి చెంది కూడా తన ఆర్థిక పరిస్థితులు తన మనుగడకే ఇబ్బందికరంగా ఉన్నా కూడా నిరంతరం ప్రజాసేవకు అంకితమై శివంపేట మండలంలోని గ్రామ గ్రామాల ప్రజలందరి గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయారు. తాను మొట్టమొదటి సారిగా మేజర్ శివంపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ గా వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన మహానుభావుడు. శివంపేట గ్రామంలో మంచినీటి కారణంగా మహిళలు ఒక కిలోమీటర్ వరకు ప్రయాణించి మంచినీళ్లు తెచ్చుకున్న రోజుల్లో మొట్టమొదటి ప్రాధాన్యత త్రాగే నీళ్లకు ఇచ్చి శివంపేట గ్రామంలో బోర్వెల్ ఏలాంటి, వాటర్ ట్యాంకు నిర్మించి ఒక్క సంవత్సరంలోనే శివంపేట గ్రామంలోని ప్రజలందరి దహార్తిని తీర్చిన మహనీయుడు. మీకు తెలుసు ఆ రోజుల్లో మహిళలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో రాత్రిపూట వాటర్ ట్యాంక్ వద్దనే నిద్రించేవారు. అలాంటి ప్రజాప్రతినిధులు చాలా అరుదు. ఒకవైపు రోడ్ల విస్తరణ మరోవైపు విద్యుత్ శక్తి అభివృద్ధిలో తన వంతు కృషిచేసి విజయాన్ని సాధించారు. ప్రతి తాండాకు రోడ్ల నిర్మాణము చేస్తూ ప్రతి తాండాలో ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగినది. ప్రతి తండాల్లో ప్రాథమిక పాఠశాల భవనాలను ప్రసాద్ హయాంలోనే నిర్మించడం జరిగింది గిరిజన మహిళలకు గిరిజనులకు, అండదండగా ఉ ంటూ వారి అవసరమైన వ్యవసాయ సంబంధమైన ప్రభుత్వం నుండి అందే అన్ని సహకారాలుత అందేటట్లుగా చూశారు. ప్రతి గ్రామంలో బోర్వెల్ వేయించారు. గూడూరు శివంపేట గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఒకవైపు వైద్యాలయాలు, రెండవ వైపు పాఠశాలలు అభివృద్ధి చేశారు. యువకులకు ప్రోత్సాహాన్ని అందించారు. విద్యార్థులు యువకులు క్రీడలలో రాణించేలా చర్యలు తీసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామ గ్రామాల్లో ప్రసాద్ చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ఒక ఉదాహరణ చెప్తాను ప్రసాద్ పెళ్లి జరిగే సమయంలోనే తాను నివసిస్తున్న గదికి కలుపులు లేనందువల్ల, గ్రామపంచాయతీ – వద ఉన్న తలుపులు తెచ్చి బిగించమని నేను సలహా ఇస్తే లేదన్న ప్రజల ఆస్తిని ఆశించకూడదు అనగా, మా సొంత డబ్బులతో తలుపులు చేయించడం జది. తాను బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నా తన ఆరోగ్యాన్ని కూడా టెక్కచేయకుండా తనకు మందుల గురించి ఇచ్చిన డబ్బులు కూడా ప్రజాసేవకు వెచ్చించేవారు. తనకు ఒక షర్టు కుట్టించుకోవాలన్న ఇబ్బందికరంగా ఉండేది. అట్టి పరిస్థితుల్లో పెళ్లి అయిన ఒక మాసంలోనే క్యాన్సర్ బయటపడి సేనా కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. శివంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణము. ట్రాన్స్ఫార్మర్ల నిర్మాణము, పోస్ట్ ఆఫీస్, బైబ్రరీలు రోడ్లు ప్రశుశాలలు వైద్యశాలను తన స్వశక్తితో ప్రభుత్వం నుండి రావలసిన నిధులను సేకరించి అభివృద్ధి పరిచారు. ఈ ప్రాంతంలో ఈరోజు హై టెన్షన్ లైన్ ఒదంటే అది ప్రసాద్ యొక్క అవిరళ కృషి అనాడు కల్వకుంట్ల చంద్రశేఖర్ గారు విద్యుత్ శాఖ మంత్రిగా ఈ ప్రాంతం నుంచి ప్రయాణిస్తున్నప్పుడు రాస్తారోకో చేసి వారికి నివేదించి, అప్పటికప్పుడు ఎస్టీ లైన్ వేయించి రైతులు తమ వ్యవసాయానికి సరిపోయేలా విద్యుశక్తిని అందించడానికి కృషి చేశారు. ప్రసాద్ పరమపదించిన వెంటనే ఒక న్యాయవాదిగా ప్రసాద్ కుటుంబానికి పెద్ద సోదరునిగా ఎంతో వేదనకు గురై ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ప్రజాక్షేమమే ఉద్దేశంతో 2004లో ఉన్నారం పెద్ద గొని ప్రసాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించడం జరిగింది. ఆ రోజు నుండి నేటి వరకు నిరంతరంగా మా చేతనైనంతవరకు మాకు తోచిన విధంగా ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నాము. మేము చేసే కార్యక్రమాలు నిస్వార్థంగా రాజకీయాలకు అతీతంగా చేస్తున్న కార్యక్రమాలు మాలో మా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మా సొంత మేనల్లుడు వై రమలు గౌడ్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినప్పటి నుండి నా వెంట ఉండి సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చారు. రమణ గౌడ్ ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రసాద్ ట్రస్ట్ చేసే కార్యక్రమాలకు రాజకీయ వ్యవహారాలకు ఏలాంటి సంబంధం లేదు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించవలసిందిగా తెలియజేస్తున్నాను. ప్రసాద్ సేవా కార్యక్రమంలో భాగంగా 100 కార్యక్రమాలు చేసాము అవన్నీ ఇక్కడ వివరించలేను. ముఖ్యంగా పాఠశాలల అభివృద్ధి, చెంది గ్రామంలో పరిశుద్ధ మంచినీటి ప్లాంట్ నిర్మాణం. గూడూరు శివంపేట పోతులబొగుడ గ్రామాలకు రెండుసార్లు డస్ట్ బిన్స్ అందించడం, వివిధ గ్రామపంచాయతీలో మొక్కలు నాటడం జరిగినది, శివంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో మొక్కలు నాటి ట్రీగార్డులు బిగించి సంరక్షించినందువల్ల ఈనాడు మొక్కలు పెరిగి ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రసాద్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు రెండు లక్షలు వెచించి మూడు గదుల నిర్మాణం చేయడం జరిగింది. ఆ విషయం మీకు తెలుసు. హై స్కూల్లో 8వ తరగతి 9వ తరగతి పిల్లలకు స్టీల్ బెంచీలు అందించడం జరిగినది. న్యాలుకు మైక్ సెట్ ని కూడా అందించాం. ప్రతి సంవత్సరము విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండే స్కాలర్షిప్లు ఇవ్వడము నోట్ బుక్ ల పంపిణీ స్కూల్ బ్యాగుల పంపిణీ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాం శివ్వం పేట హైస్కూల్లో మండల స్థాయిలో గల పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 40 మందికి ఒకేసారి ప్రోత్సాహకాలు అందించిన విషయం మీరు అందరికీ తెలుసు, జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి మండల స్థాయి ప్రజలకు 20 మంది నిపుణుల డాక్టర్ ద్వారా ఉచిత సేవలు అందించి ఉచిత మందులు ఇవ్వడం జరిగినది. గూడూరు గ్రామంలో మూడు రోజులు నిరంతర నేత్ర శిబిరము నిర్వహించి శివంపేట గూడూరు గ్రామ ప్రజలకు నేత్ర శిక్షతో పాటు ఉచిత కళ్ళద్దాలు అందించిన విషయం మీకు తెలుసు, శివంపేట గూడూరు గ్రామంలో పలుసార్లు దుప్పట్ల పంపిణీ చేశాం.

**ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్**
**జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ !!**

నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నాం. గూడూరు గ్రామంలో ఎన్నోసార్లు వృద్ధులైన వారికి వస్త్రాలు అందజేశాం. పండుగ సమయంలో ముస్లిం సోదరులకు పండుగకు సరి పడే సరుకులు అందించాం. మరియు నూతన వస్త్రాలు కూడా అందించడం జరిగింది. రకరకాల వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి కూడా మా వంతు సహకారం అందించాం. ఎన్నోసార్లు గూడూరు గ్రామంలో గృహిణులకు మహిళలకు బహుమతులను అందజేశాం. కస్తూర్బా స్కూలును దత్తత తీసుకోని పాఠశాలలో సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించాం. సోలార్ ఫెనిషింగ్ చేయించాం. ఎల్ఈడీ లైట్లు చేయించాం. ఉపాధ్యాయులకు సిబ్బందికి కుర్చీలు అందించాం. నిరంతరంగా అశోక్ కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ప్రసాద్ దారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహకాలు స్కూల్ ప్యాడ్స్ బిస్కెట్లు పళ్ళు లాంటివి అందిస్తున్నాం. నాణ్యతమైన విద్యను భవిష్యత్తులో నాణ్యతమైన క్రమశిక్షణతో కూడిన జీవితాలు ఏర్పరచుకునేలా సలహాలను అందిస్తున్నాం. ఇక ముందు అందిస్తాం గురూ గ్రామంలో 70 ఎద్దడి లైట్లు, ఎన్ని గ్రాములు 30 ఎల్లుండి లైట్లు వేయించడం జరిగింది. గురు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు 8 లక్షల రూపాయలను లోన్ కింద డ్రైనేజ్ పైపులు వేయడానికి ఆర్థిక సహాయం అందించడం జరిగినది. గూడూరు గ్రామంలో జోర్వెల్స్ ఏసి ప్రజల దహార్తీ కి శు ప్రై నీరు అందించడం జరుగుతుంది. అదేవిధంగా కస్తూర్బా స్కూల్ విద్యార్థులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అదే బోర్వెల్ ద్వారా నీళ్లు అందించడం జరిగింది. గూడు గ్రామంలో శివంపేట పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు బిగించిన విషయం మీకు. అందరికీ తెలుసు, నిరుపేదైన మహిళలు విద్యార్థులకు ఇల్లు నిర్మాణంతోపాటు కుట్టు మిషన్లు అందించడం జరిగినది. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఇక్కడ వివరించలేము మీకందరికీ తెలుసు మేము ప్రసాద్ ట్రస్ట్ 2004లో స్థాపించినప్పుడు తయారుచేసిన లోగోలో సర్వ మతాలను దృష్టిలో ఉంచుకొని చేసిన లోగో అందులో వైద్యాలయాలకు విద్యాలయాలకు దేవాలయాలు మసీదులు చర్చిలు తోబాటు తాగునీటి వ్యవసాయం ప్రకృతిని కాపాడే వృక్షాలు వృద్ధుల సంక్షేమం దృష్టిలో ఉ ంచుకొని చేసిన లోగో, మీరు ఇక్కడ ఉన్న వ్యానర్ పైన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. అప్పటి జిల్లా కలెక్టర్ దినకరన్ ద్వారా వెబ్సైట్, ప్రారంభించుకోవడం ఎప్పుడు అవకాశం ఉన్న ప్రజా సేవలో ముందుండి మా సొంత అవసరాలు వ్యవహారాలను పక్కకు పెట్టి మా కుటుంబాల సంక్షేమం పక్కకు పెట్టి ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నాము. ఈ మధ్యనే వయసు వల్ల ఆరోగ్య కారణాలవల్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ధర్మ సంబంధమైన సేవా కార్యక్రమం పై మాత్రమే దృష్టిని సారిస్తున్నాం ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులు అందించే సేవల్లాగా మేము సేవలు చేయలేం, మాకు సముచితం అనిపించిన సహాయాన్ని మాత్రమే మే అందించగలం అన్ని సందర్భాల్లో ప్రతి ఒక్కరికి సహాయం అందకపోవచ్చు ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకొని ముఖ్యంగా మరియు వ్యక్తిగతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం ఎంతో శ్లాఘనీయం ఆశించదగిన విషయం అని తెలిపారు. 20వ వర్ధంతి సందర్భంగా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని జిన్నారం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రసాద్ విగ్రహానికి సమాధికి ఘనంగా నివాళులు అర్పించారు. శివంపేట మండలంలోని పలు ప్రాథమిక పాఠశాల గూడూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాంబండ, లలో విద్యార్థులకు బిస్కెట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాంబండ పాఠశాల ఉపాధ్యాయులు, తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్, వామన్ శర్మ, గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ రెడ్డి (చిన్న ) గూడూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com